## క్లుప్తంగా

### మల్లిఖార్జునస్వామి కల్యాణంలో ప్రభుత్వ విప్



పూజలు చేస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని చామనపల్లిలోని మల్లిఖార్జునస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన కల్యాణోత్సవంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆయనను ఘనంగా సన్మానించింది. తర్వాత మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పుష్కర బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పుస్కూరి పద్మ, మాజీ సర్పంచ్ జితేందర్‌రావు, మాజీ ఎంపీపీ కొడారి అంజన్న, గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల నాగరాజు, మాజీ సర్పంచ్ పాలమాకుల మాధవరెడ్డి పాల్గొన్నారు.

### కార్మికులకు సొంతిళ్లు అందేలా చూడాలి



వినతిపత్రం అందజేస్తున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు సొంతిళ్లు అందేలా చూడాని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి వినతిపత్రం అందజేశారు. బుధవారం గోదావరిఖని పర్యటనకు వచ్చిన మంత్రిని కలిసి సమస్యలు వివరించారు. సింగరేణిలో 1998 కంటే ముందు ఏవిధంగా తండ్రి కొడుకుల ఉద్యోగాలు భర్తీ చేశారో అదే పద్ధతి కొనసాగించేలా చూడాలన్నారు. మారుపేర్ల సమస్య పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న అభ్యర్థులందరికీ ఉద్యోగాలివ్వాలని, కొత్త గనుల తవ్వకాలు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఆయన వెంట నాయకులు మెండె శ్రీనివాస్ ఉన్నారు.

### పీడీఎస్ బియ్యం తూకం వేయాలి

గోదావరిఖనిటౌన్: రేషన్ డీలర్ల చౌక ధరల దుకాణానికి రావాల్సిన పీడీఎస్ బియ్యాన్ని పెద్దపల్లి ఎంఎల్ఎస్ గోదాం పాయింట్ వద్ద ఆరునెలల నుంచి కాంటా ద్వారా తూకం వేయడం లేదని, గన్నీ సంచులు చిరిగినవి వస్తున్నాయని, మున్సిపల్ కార్పొరేషన్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మామిడి తిరుపతమ్మ, ప్రధాన కార్యదర్శి సిద్ధ సంధ్యారాణి సిద్ధరాజు కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు రాత పూర్వకంగా విన్నవించినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### ఆర్థిక చేయూత

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన శ్రీలత–రవి దంపతుల కూతురు నమిత వివాహానికి 1990–91లో రవితో పాటు ఏడో తరగతి చదివిన లింగేశ్వర పాఠశాల పూర్వ విద్యార్థులు రూ.35వేల నగదు అందజేశారు. స్నేహితులు కేవీ రాజిరెడ్డి, సదస్సు లింగారావు, స్వప్న, లత, వరలక్ష్మి ఉన్నారు.

### చెట్లకొమ్మల తొలగింపు పనులు ప్రారంభం



చెట్లకొమ్మలు తొలగించివేస్తున్న ఎస్సై స్వామి

సాక్షి ఎఫెక్ట్

పాలకుర్తి: బసంత్‌నగర్ సమీపంలోని కన్నాల టోల్‌ప్లాజా నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ఫోర్ లేన్ రహదారిపైకి వంగి ఉన్న చెట్ల కొమ్మలను బుధవారం టోల్‌ప్లాజా సిబ్బంది తొలగించారు. 'ప్రమాదకరంగా ఫోర్ లేన్ రహదారి' పేరున గతనెలలో 24న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి బసంత్‌నగర్ ఎస్సై స్వామి స్పందించారు. ఫోర్‌లేన్ రహదారి నిర్వహణ సంస్థ అధికారులతో మాట్లాడి రహదారిపై ప్రమాదకరంగా వంగి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని తెలిపారు. రహదారి నిర్వహణ సంస్థ అధికారుల ఆధ్వర్యంలో బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద కొమ్మల తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు.

#### ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

పెద్దపల్లిరూరల్: పల్లెల్లోని నిరక్షరాస్యులకు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించాలని హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ అన్నారు. పెద్దపల్లి మండలం మారేడుగొండలో గాయత్రి డిగ్రీ, పీజీ విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సమద్‌ద అధ్యాపకురాలు ఆమని ఉన్నారు.

# అయ్యా మాకు న్యాయం చేయండి



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న చిరు వ్యాపారులు



నిర్మాణాల కూల్చివేతను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీకాంత్ (ఫైల్)

- రోడ్డుపక్కన జీవనోపాధి పొందుతున్న చిరువ్యాపారులు
- ప్రత్యామ్నాయం చూపాలని వేడుకోలు

జ్యోతినగర్: 'పొట్ట చేత పట్టుకుని రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాం.. గ్రీన్‌బెల్ట్ స్థలమని, రోడ్డు నిర్మిస్తామని మాకు నోటీసులు జారీ చేసి దుకాణాలను తొలగిస్తే మేము.. మా కుటుంబం ఎలా బతకాలి..మాకు న్యాయం చేసి జీవనోపాధి పొందేందుకు మార్గం చూపాలి' అని ప్రజాప్రతినిధులు, అధికారులను వేడుకుంటున్నారు చిరు వ్యాపారులు.

**ఎప్పటికీ సమస్యలే..**

ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ రాజీవ్ రహదారి, సర్వీసు రోడ్డు మధ్యలో హైటెన్షన్ విద్యుత్ తీగల కింద ఉన్న స్థలంలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారిని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం వారు నోటీసులు జారీ చేసి స్థలాల్లో నిర్మించిన వాటిని తొలగించాలని ఆదేశించడంతో చిరు వ్యాపారులు తమ జీవనాధారం కోల్పోతున్నామని, తమ కుటుంబాలను పోషించుకునే మార్గాలు దూరం అవుతున్నాయని మనోవేదన చెందుతున్నారు. 2014లో రాజీవ్ రహదారి నిర్మాణం క్రమంలో సర్వీసురోడ్డు కోసం దుకాణాల సముదాయాన్ని తొలగించారు. తొలగించిన స్థలంలో సర్వీసు రోడ్డు నిర్మించకపోవడం, స్థలంపైన విద్యుత్ హైటెన్షన్ తీగలు ఉండటంతో సర్వీసు రోడ్డును కొంత దూరం జరిపి నిర్మించారు. అనంతరం మధ్యలో ఉన్న స్థలంలో తాత్కాలికంగా దుకాణాలు కొనసాగించేందుకు అనుకూలంగా వ్యవహరించడంతో చిరువ్యాపారులు తమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం దుకాణాలు తొలగించాలని నోటీసులు ఇవ్వడంతో పాటు కొన్ని దుకాణాలను కూల్చివేయడంతో తమకు న్యాయం చేయండి అని 40మందికి పైగా చిరు వ్యాపారులు అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.

### జీవనోపాధి కోల్పోతాం



మా దుకాణాలు తొలగిస్తే మా బతుకులు, మా జీవనం కోల్పోతాం. చాలా రోజులుగా ఇక్కడే నివసిస్తున్నాం. మా దుకాణాలు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడంతో ఆవేదన చెందుతున్నాం. మాకు న్యాయం చేయండి.

– స్వరూప, చిరువ్యాపారి, మేడిపల్లి సెంటర్, ఎన్టీపీసీ రామగుండం

### ప్రత్యామ్నాయం చూపండి



ప్రతిరోజూ కూరగాయలు తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాను. దుకాణాలు ఖాళీ చేస్తే మా కుటుంబాన్ని మేమెలా పోషించుకోవాలి. మాకు ప్రత్యామ్నాయం చూపండి.

– లత, కూరగాయల విక్రేత, మేడిపల్లి సెంటర్, ఎన్టీపీసీ రామగుండం





## ట్రిపుల్ రైడింగ్.. ర్యాష్ డ్రైవింగ్



ఒకవైపు విపరీతమైన సౌండ్ పొల్యూషన్, మరోవైపు ముగ్గురేసి తిరుగుతూ సర్కస్ ఫీట్లు, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినుల ముందు పనికిరాని పాట్లు పడుతూ విమర్శల పాలయ్యారు కొందరు ఆకతాయిలు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష ముగించుకొని వస్తున్న విద్యార్థినుల ఎదుట టీజింగ్ చేస్తూ పిచ్చిపిచ్చి విన్యాసాలతో బండ్లు నడుపుతూ చూపరుల కోపాగ్నికి గురైనా చేసేదేమీలేక అందరూ చూస్తుండిపోయారు. చివరికి పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించడంతో ఊపిరి పీల్చుకున్నారు విద్యార్థినులు వారి తల్లిదండ్రులు. టూ వీలర్‌పై ముగ్గురు తిరుగుతూ సర్కస్ ఫీట్లు చేస్తూ పరీక్ష కేంద్రం వద్ద పిచ్చిచేష్టలు చేస్తున్న టూవీలర్ రైడర్స్‌ని 'సాక్షి' కెమెరాలో బంధించింది.

– సాక్షి ఫోటోగ్రాఫర్, పెద్దపల్లి

### శ్రీరామచంద్రస్వామి ఆలయంలో పూజలు



హారతి తీసుకుంటున్న మాజీ మంత్రి, జెడ్పీచైర్మన్

ధర్మారం: మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతాలక్ష్మణ హన్మంత్ సమేత శ్రీరామచంద్రస్వామి పుష్కరోత్సవాలు బుధవారం నిర్వహించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ పూజలు చేశారు. జెడ్పీటీసీ ఆలయ కమిటీ చైర్మన్ పుస్కూరి పద్మజా, మాజీ సర్పంచు జితేందర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా మాజీ సభ్యుడు పుస్కూరి రామారావు పాల్గొన్నారు.

### మంత్రికి సన్మానం



మంత్రిని సన్మానిస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబును ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ మేరకు రామగుండం రీజియన్‌కు సంబంధించిన పనుల గురించి జీఎం మంత్రికి వివరించారు.

### బీసీ లైజన్ ఆఫీసర్ల ఏర్పాటుపై హర్షం

గోదావరిఖని: సింగరేణి చరిత్రలో బీసీలైజన్ ఆఫీసర్ల ఏర్పాటుకు అంగీకరిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పూలాభిషేకం చేశారు. క్వాలిటీ డీజీఎం సాయిప్రసాద్, అధికారులు రాజన్న, కట్ట శ్రీధర్, సారంగపాణి, శ్రవణ్ కుమార్, గంట మధు, బత్తుల పోషయ్య, సదానందం, పద్మ పాల్గొన్నారు.

**పార్లమెంట్ ఎన్నికల్లో వంశీకే మద్దతు**

పెద్దపల్లిరూరల్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్న గడ్డం వంశీకృష్ణకే మద్దతునిస్తామని బీసీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ అన్నారు. పెద్దపల్లిలో బుధవారం విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజయ్యతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సురేశ్‌గౌడ్, జగదీశ్, నాయకులు తూముల మహేశ్ ఉన్నారు.

## సంక్షిప్త వార్తలు

**బాబ్లీ కేసులో మహారాష్ట్ర కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే**

పెద్దపల్లిరూరల్: టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బాబ్లీ ప్రాజెక్టు నీటి కోసం పోరాటం చేసిన సమయంలో నమోదైన కేసులో బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, కరీంనగర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, ప్రకాశ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే షిండే, రత్నం మహారాష్ట్రలోని సెషన్ కోర్టులో హాజరయ్యారు.

**పంచాయతీ కార్యదర్శికి సన్మానం**

రామగిరి: మండలంలోని పన్నూర్ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సరితను బుధవారం ఎంపీటీసీ చిందం మహేశ్ ఆధ్వర్యంలో సన్మానించారు. మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తాటి సతీశ్, గందం శ్యామ్, సిద్దం రాంనారాయణ, పెరుమాండ్ల శ్రావణ్, రాకేశ్, మణిదీప్, అజయ్ పాల్గొన్నారు.

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా**

సుల్తానాబాద్: ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని శివాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సుజాతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. డైరెక్టర్లుగా రవీందర్, లింగమూర్తి, రాజు, శ్రీలత ప్రమాణ స్వీకారం చేశారు.

**నేత్రదానం**

కోల్‌సిటీ: గోదావరిఖని పరశురాంనగర్‌కు చెందిన గడ్డి రాజకొమురయ్య(50) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. మాజీ కానిస్టేబుల్ దేవి లక్ష్మీనర్సయ్య, బ్లూడార్ట్ కొరియర్ నిర్వాహకుడు క్రాంతి అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో రాజకొమురయ్య నేత్రాలను, టెక్నీషియన్ అరిఫ్ ద్వారా సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి అభినందించారు.

**ధూళికట్టలో గ్రామసభ**

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో బుధవారం ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో అనిల్ రెడ్డి, కార్యదర్శి అభిజిత్ అధికారులు పాల్గొన్నారు.

**సీసీరోడ్డు పనులు ప్రారంభం**

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కుర్మపల్లిలో కాంగ్రెస్ నాయకులు సీసీరోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. గ్రామశాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, ఎంపీటీసీ కొట్టె సందీప్, మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, నాయకులు దేవ రామస్వామి, ముచ్చకుర్తి శ్రీనివాస్, వీరవేణి రాజమౌళిగౌడ్, రేండ్ల కృష్ణమూర్తి, దాసరి మనోజ్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు**

పాలకుర్తి: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను విమర్శించే నైతికత మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌కు లేదని కన్నాల సింగిల్‌విండో చైర్మన్, కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మికసంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం బసంత్‌నగర్ ప్రెస్‌భవన్‌లో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం అభివృద్ధికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు చేయిస్తే తాను మంజూరు చేయించిన నిధులని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, కేశోరాం గుర్తింపు కార్మికసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహేశ్, మహిళా నాయకురాలు గంగమ్మ, కొమురయ్య, మధునయ్య పాల్గొన్నారు.

**అనుమతి ఉన్నా కూల్చివేశారు**

మంథని: ఇంటి నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నా అధికారులు కూల్చివేశారని మంథనికి చెందిన వ్యాపారి వొల్లాల సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ అనుమతితో మూడేళ్ల క్రితం బిల్డింగ్ నిర్మించానని, ఆ సమయంలో రెండు అంతస్తులకు అనుమతి తీసుకున్నానని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణం పూర్తయిన మూడేళ్ల తర్వాత అనుమతి లేదని నోటీసులు ఇచ్చామంటూ అధికారులు బిల్డింగ్‌ను కూల్చివేశారని వాపోయాడు. బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు ఉన్నాయని, ఉన్నతాధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

## రైస్‌మిల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎలిగేడు: రైస్‌మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. బుధవారం మండలంలోని శివపల్లిలో ఎమ్మెల్యే విజయరమణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సవరించి, కనీస వేతనం ఇచ్చేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైస్‌మిల్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర అంజయ్య, రైస్‌మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాజమల్లు, నాయకులు పూసాల సంపత్, హరికిషన్, జాకీర్, బండారి స్వామి, ప్రసాద్, లక్ష్మయ్య, బండారి తిరుపతి, వెంకటేశ్, బండారి రమేశ్, సంపత్, దుర్గం మహేందర్, విలాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వీడ్కోలు హంగామా



ఓదెల: కనగర్తి పాఠశాలలో..



ముత్తారం: నృత్యం చేస్తున్న విద్యార్థులు



ఎలిగేడు: నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఓదెల: మండలంలోని ఓదెల, కనగర్తి, పొత్కపల్లి, కొలనూర్ హైస్కూల్లో బుధవారం విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్, ముత్తారం జెడ్పీపాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకున్నాయి.

## అన్ని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమానాయక్

మంథని: రానున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతీ తహసీల్దార్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని, ప్రతి బీఎల్‌వో ద్వారా ఓటర్ లిస్టులో అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదయ్యేలా చూడాలని ఆర్డీవో హనుమానాయక్ ఆదేశించారు. నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంథని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఆర్డీవో సమావేశమయ్యారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్లను ఆర్డీవో ఆదేశించారు. నియోజకవర్గంలో ఎన్నికల ఖర్చు వివరాల పర్యవేక్షణకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లను, చెక్‌పోస్టు వద్ద 24 గంటల పర్యవేక్షణకు మూడు స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీడియో వీవింగ్ టీంతో పాటు ప్రతి మండలానికి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆఫీసర్, పోలింగ్ స్టేషన్ల పర్యవేక్షణకు 37 సెక్టార్ ఆఫీసర్లను నియమించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను పార్టీ నుంచి నియమించుకోవాలని ఆయన సూచించారు.

## కనుల పండువగా నాగవెల్లి పట్నం



బోనాలతో మహిళలు

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీరావుల మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం వేశారు. మహిళలు బోనాలతో శోభాయాత్రగా తీసుకొచ్చి పట్నంపై ఉంచి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం స్వామివారి అగ్ని గుండాల్లో భక్తులు నడిచి తమ భక్తిని చాటుకున్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్, మాజీ సర్పంచ్ నర్సింహయాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు కొమ్ము ఐలయ్య, కనుకయ్య, కొమురయ్య, మల్లేశం, సురేందర్ పాల్గొన్నారు.

### ఇళ్లను కూల్చివేయడం బాధాకరం

మంథని: అనేక కష్టాలకోర్చి ఇళ్లు నిర్మించుకుంటే ఆ ఇంటిని కూల్చివేయడం సరికాదని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు శంకర్ లాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో ఇంటి నిర్మాణాలను కూల్చడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే మంథనిలో ప్రజలకు ఇబ్బందులు రావడం విచారకరమన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు గర్రెపల్లి సత్యం, కాయిత సమ్మయ్య, నాయకులు మంథని లక్ష్మణ్, వేల్పుల గట్టయ్య, ఆసిఫ్ ఉన్నారు.

### నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం

కోల్‌సిటీ: గోదావరిఖని జీఎం కాలనీకి చెందిన బీజేపీ ఎస్సీమోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అత్తమ్మ చావా సీతమ్మ(85) ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందారు. కాగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధురాలు శశికళ సూచన మేరకు కుటుంబ సభ్యులు సీతమ్మ నేత్రాలను దానం చేసి, మరో ఇద్దరు అంధులకు వెలుగు ప్రసాదించారు. బుధవారం ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేత్రదాత సంస్మరణ సభను జీఎం కాలనీలో నిర్వహించారు. నేత్రదాతకు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, ప్రతిధులు వాసు, శశికళ అందజేశారు.

### తలసేమియా బాధితుల కోసం రక్తదానం



రక్తదానం చేస్తున్న గంట వెంకటరమణారెడ్డి

రామగిరి: సెంటనరీకాలనీ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి ఇప్పటివరకు 18సార్లు రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, టీబీజీకేఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

**తాగునీటి ఇబ్బందులు రానివ్వం**

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని సుగ్లాంపల్లి, శ్రీరాములపల్లికి వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రానివ్వనని కౌన్సిలర్ పసేడ్ల మమత అన్నారు. బుధవారం నీటి సరఫరా చేసే పైపులైన్‌లను ఆమె సందర్శించి పరిశీలించారు. 1వ వార్డులో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పాత గ్రామపంచాయతీ వద్ద ఉన్న బోర్‌వెల్ నుంచి మంచినీటి సరఫరా చేసే బావిలోకి లిఫ్ట్‌కోసం పరిశీలించారు. ప్రసుత్తం నిరుపయోగంగా ఉన్నందున ఈ బోర్‌వెల్ నుంచి నీటిపరఫరా చేసే బావి వరకు నూతన పైపులైన్ ఏర్పాటు చేశారు.

## సింగరేణి క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుంది



మాట్లాడుతున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: సింగరేణి సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు తెలిపారు. బుధవారం ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటనరీకాలనీ సీఈఆర్ క్లబ్‌లో క్రీడా వార్షికోత్సవాలు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు, ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, ఏరియా అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, గౌరవ కార్యదర్శి వి.సునీల్‌ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.